# తొలి వెలుగు

శనివారం,
15 జనవరి 2022

www.tolivelugu.com

హైదరాబాద్ | డిజిటల్ డైలీ (వెబ్సైట్ విజిటర్స్‌కు మాత్రమే)


## అలల చదరంగం



మిచిగాన్, తొలివెలుగు:ఎడారి ప్రాంతాల్లో గాలులకు ఇసుక కొట్టుకుపోవడం సహజమే. సముద్రం, సరస్సుల దగ్గర పొడిగా ఉన్న ఇసుక కూడా గాలుల తీవ్రతకు కదులుతుంటుంది. అయితే.. అమెరికాలోని మిచిగాన్ సరస్సు దగ్గర తడిగా ఉన్న ఇసుక బలమైన గాలులకు కొట్టుకుపోయింది. ఈ క్రమంలో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వైరల్ న్యూస్..

నాలుగేళ్ల కిందటి మాట.
"వచ్చే ఏడాది ఏప్రిల్ నుండి
రైతులు వాడే 24 లక్షల
టన్నుల ఎరువులు వందకు
వంద శాతం ఫ్రీగ ఇస్తాం"
-KCR.
చటాకు సుత ఇయ్యలే.
..
ఇయాల ఎరువుల ధరలు
పెంచిన్రని ప్రధానికి లేఖ
రాసిండటనయా!! 😂


**తొలివెలుగు పాఠకులకు**
**సంక్రాంతి శుభాకాంక్షలు**


# కన్నేస్తే.. కబ్జా

## కూకట్ పల్లిలో.. ఫినిక్స్ దొంగాట

**గల్ఫ్ ఆయిల్ భూములకు రెక్కలు**
**ఇండస్ట్రియల్ భూముల్లో రియల్ ఎస్టేట్**
**ఫినిక్స్ బినామీకి అమ్మేందుకు హిందూజా దొంగ ఒప్పందం**
**500 మంది బతుకు రోడ్డుపాలు!**
**భూములఅప్పగింతకు ఎండీ ప్రమాణిక్ తొలగింపు**
**గజం లక్ష యాభై వేల భూమి.. 25 వేలకే ఒప్పందం**
**పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ షేర్ హెూల్డర్స్ కు కుచ్చుటోపీ**
**ఫినిక్స్ భూ ఫిక్సింగ్ పార్ట్- 20**

హైదరాబాద్, తొలివెలుగు:

ఫినిక్స్ భూభాగోతాలంటేనే ఒడవని ముచ్చట.ఇప్పటికే 19 కథనాలతో ఫినిక్స్ బండారంబట్టబయలు చేసింది తొలివెలుగు. అంతేకాదు.. ఈ అక్రమాలకు ప్రభుత్వ పెద్దలు ఎలా సహకరిస్తున్నారో సవివరంగా కళ్లకు కట్టింది. ఫినిక్స్ కూకట్ పల్లిలోని ఐడీఎల్ చెరువు పక్కనే ఉన్న జీఓసీఎల్ కార్పోరేషన్ లిమిటెడ్ (గల్ఫ్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్) భూములను అప్పనంగా కొట్టేసేందుకు ఏడాదిన్నర క్రితమే ప్లాన్ వేసుకుంది. హైదరాబాద్‌కి పరిశ్రమల్లో ఐకాన్‌గా ఉండే ఇండియన్ డెటోనేటర్స్ లిమిటెడ్‌కు అనుకూలంగా పేర్లు మార్చుకుంటూ వచ్చారు.ఫినిక్స్ బినామీలు ఎంటరైనప్పటి నుంచి ఆ కంపెనీల్లో ప్రకంపనలు ప్రారంభమయ్యాయి. అంతేనా.. పెద్ద స్థాయి పదవుల్లో చకచకా మార్పులు మొదలైపోయాయి. ఎంప్లాయిస్ భవిష్యత్‌ని

**పూర్తి కథనం..** https://tolivelugu.com/










## బడ్జెట్ భేటీకి సిద్ధం



ఢిల్లీ, తొలివెలుగు:
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఈనెల 31నుంచి ఏప్రిల్8వరకు నిర్వహించాలని నిర్ణయించారు. పార్లమెంట్ వ్యవహారాల కేబినెట్ కమిటీ సిఫారసు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. తొలిరోజు ఉభయసభల్లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగం ఉంటుంది. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో బడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం ఉంది.ఈ సమావేశాలు రెండు భాగాలుగా జరగనున్నాయి.ఈనెల31 నుంచి ఫిబ్రవరి 11వకు ఒక భాగం... నెల

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## పీఎం.. సీఎం.. ఓ కవిత

చండీగఢ్, తొలివెలుగు: పంజాబ్ పర్యటన సందర్భంగా ప్రధాని మోడీ భద్రతా వైఫల్యం ఎంతటి వివాదం అయ్యిందో చూశాం. ఇప్పటికీ కాంగ్రెస్, బీజేపీ మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. మోడీకి భద్రత కల్పించడంపై చన్నీ విఫలమయ్యారని విమర్శలు పెరిగాయి. విషయం సుప్రీంకోర్టు దాకా వెళ్లింది. ఈ నేపథ్యంలో మొత్తానికి ఆయన పెదవి విప్పారు. ప్రధాని మోడీ క్షేమంగా ఉండాలంటూ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానన్నారు. పైగా తన మాటలను ఒక దోహా రూపంలో కవితాత్మకంగా వినిపించారు. “తుమ్ సలామత్ రహెూ..

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బీసీల గోడు పట్టదా?

**● ఫీజులపై బండి గళం**

హైదరాబాద్, తొలివెలుగు:



టీఆర్ఎస్ సర్కార్‌ను ప్రతీ అంశంలో ఇరుకున పెట్టాలని తీవ్ర ప్రయత్నాల్లో ఉన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్. 317 జీవోను వ్యతిరేకిస్తూ ఇప్పటికే పోరాటం సాగిస్తున్న ఆయన.. తాజాగావిద్యార్థుల సమస్యలపై గళమెత్తారు. ప్రభుత్వం బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకారవేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో మాదిరిగానే ఇంజి నీరింగ్, మెడిసిన్, ఐఐటీ వంటి ప్రొఫెషనల్ కోర్సులు చదివేవారికి పూర్తిగా ఫీజులుచెల్లించేలా జీవో18ని సవరించాలన్నారు. 10వేలలోపు ర్యాంకు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఢిల్లీలో బాంబ్ భయం

ఢిల్లీ, తొలివెలుగు:



ఉగ్రమూకలు రిపబ్లిక్ డే సందర్భంగా బాంబ్ దాడులకు ప్లాన్ చేసినట్లు కనిపిస్తోంది. ఢిల్లీలోని ఘాజీపూర్ లోని పూల మార్కెట్‌లో ఐఈడీ బాంబ్‌ను గుర్తిం చారు. సకాలంలో దాన్ని గుర్తించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. మార్కెట్ దగ్గర బ్యాగ్‌ను వదిలేసి పోయారు దుండగులు. స్థానికులు దాన్ని చూసి అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించారు. బాంబ్ స్క్వాడ్, ఎన్ఎస్జీకి పోలీసులు సమాచారంఅందించారు. ముందు జాగ్రత్తగా అగ్నిమాపక వాహనాలనుపిలిపించారు. బాంబ్ స్క్వాడ్ సిబ్బంది బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి నిర్వీర్యం చేశారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పూల మార్కెట్‌ను ఖాళీ చేయించారు అధికారులు.ఇంకెక్కడైనా పేలుడు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మళ్లీ సూర్య నమస్‘కారం’

శ్రీనగర్, తొలివెలుగు:



మకర సంక్రాంతి.. సూర్యుడు కొద్దిగా ఉత్తరాన ఉదయించే రోజు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని సూర్య నమస్కారాల ద్వారా ప్రతి ఒక్కరిలో ఉత్తేజాన్ని నింపాలన్న లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది కేంద్రం. యోగాసనాలు వేసి సూర్య భగవానుడికి అంజలి ఘటించాలన్నది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.అయితే జమ్మూ కాశ్మీర్ లో దీనిపై అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ సూర్య నమస్కారాలకు సంబంధించి తాజాగాఉత్తర్వులు జారీ చేసింది.ఆజాదీకా అమృత్ మహెూత్సవ్ వేడుకల కింద పెద్దఎత్తున సూర్య నమస్కారంనిర్వహించాలనికేంద్రం కోరుతోందని ఆఉత్తర్వుల్లో పేర్కొంది.ఈ కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నాలని ఆదేశించింది. అయితే.. ఈ ఉత్తర్వులపై మండిపడుతున్నారు జమ్మూకాశ్మీర్ నేతలు.ఇలాంటి చర్యలు కాశ్మీరీలను కించపరచడమేనని అన్నారు మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## తెలుగు లోగిళ్లలో.. ‘భోగి’ భాగ్యాలు

హైదరాబాద్, తొలివెలుగు:తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటేలాకొనసాగుతున్నాయి.భోగభాగ్యాల భోగికి మంటలతో ప్రజలు స్వాగతంపలికారు. తెలుగురాష్ట్రాల్లో పెద్దఎత్తున భోగిమంటలు వేశారు. కోలాటాలు ఆడుతూ భక్తిశ్రద్ధలతో పూజలుచేశారు. వాడవాడలా భోగి మంటలు వేసి చిన్నాపెద్దా సందడి చేశారు. ప్రధాని మోడీ తెలుగు రాష్ట్రాల ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలిపారు. చెన్నైలోని తన ఇంట్లో కుటుంబ సభ్యులతో కలసి సంబరాలు చేసుకున్నారు తెలంగాణ గవర్నర్ తమిళి సై. ప్రజలు సిరి సంపదలు,

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మాస్క్ లేకుంటే రిస్కే



**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ట్విట్టర్ సారు.. పరువు గంగపాలు

హైదరాబాద్, తొలివెలుగు:

**మరోసారి పప్పులో కాలేసిన కేటీఆర్**
**సవాల్, యూటర్న్.. షరా మామూలే**
**గతంలోనూ ఇలాగే తప్పించుకున్నారట**
**వైట్ ఛాలెంజ్ పై విశ్లేషకుల విమర్శలు**



రాజకీయాల్లోసవాళ్లు..ప్రతిసవాళ్లు కామన్. ప్రతిపక్షాలు కామెంట్స్ చేయడం.. అధికార పక్షం కౌంటర్స్ ఇవ్వడం తరచూజరిగేవే.ఈ క్రమంలోనే ఛాలెంజ్‌లు విసురుకుంటూ ఉంటారు నాయకులు. అయితే.. ఏదో సవాల్ చేశామన్నట్లు కాకుండా దానిపై బలంగా నిలబడితేనే జనాల్లో ఓగుర్తింపు ఉంటుంది. లేకపోతే పరువు గోవిందా. ప్రస్తుతం అలాంటి సిచ్యువేషన్‌లోనే ఉన్నారు ఐటీమంత్రి,కాబోయే సీఎంగా ప్రచారంలో ఉన్న కల్వకుంట్ల తారక రామారావు. రాష్ట్రంలో రైతులకు తాము చేస్తున్నంత మేలు ఏ రాష్ట్రం చేయడం లేదనేది కేటీఆర్ వాదన. దీనిపై చర్చకు ఎవరొస్తారో రండి చూద్దామని ఈమధ్య సవాల్‌చేశారు. ఆయన ఛాలెంజ్‌ను టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్వీకరించారు. చర్చకు సై.. ప్లేస్ మీరు చెప్పినా సరే.. నన్ను చెప్పమన్నా సరే.. ఎక్కడైనా సరే.. ఎప్పుడైనా సరే అంటూ ప్రతి సవాల్ విసిరారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## సఫారీ చేతిలో సఫా



కేప్ టౌన్, తొలివెలుగు:
టీమిండియా ఓటమిపాలైంది. సఫారీ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలవాలన్న ఆశ కలగానే మిగిలిపోయింది.తొలిటెస్టులో విజయం సాధించినభారత్ రెండు,మూడు మ్యాచ్‌లో ఓటమి చెందింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నేను లోకల్.. ముదురుతున్న వివాదం

తిరుపతి, తొలివెలుగు:తిరుపతి ఎయిర్ పోర్ట్ నీరు నిలిపివేతపై బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కేంద్ర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు లేఖ రాశారు. వైసీపీ నేత అభినయ్ రెడ్డి వ్యవహారంపై విచారణ జరిపించాలని కోరారు. ఇటీవల రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ తిరుపతి పర్యటనకు విమానంలో వచ్చినప్పుడు డిప్యూటీ మేయర్ హోదాలో స్వాగతం పలికేందుకు ఎయిర్ పోర్ట్ కు వెళ్లిన భూమన అభినయ్ కు చేదు అనుభవం ఎదురైంది. సిబ్బంది లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదంటూ నిలిపివేశారు. ఆ తర్వాత ఎయిర్ పోర్ట్ కు నీటి సరఫరా నిలిచిపోయింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మల్లాది ఇకలేరు

హైదరాబాద్, తొలివెలుగు: ప్రముఖ ప్రవచన కర్త మల్లాది చంద్రశేఖర్ శర్మ కన్నుమూశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పరమ పదించారు. చంద్రశేఖర్ శర్మ వయసు 96 ఏళ్లు. ఉగాది పంచాంగ శ్రవణం, పురాణ ఇతిహాసాలను ప్రజలకు సులభంగా అర్థం అయ్యేలా ప్రవచనాలు చేసేవారు. ఉభయ వేదాంత పండితులుగా ఆయనకు పేరుంది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మహేష్ బాబు.. సేఫ్

హైదరాబాద్, తొలివెలుగు:ఇటీవల కాలంలో చాలామంది సినీ స్టార్స్ కరోనా మహమ్మారి బారిన పడ్డారు. అందులో సూపర్ స్టార్ మహేష్ బాబు కూడా ఉన్నారు. జనవరి6న ఆయనకు పాజిటివ్ రాగా అప్పటి నుంచి హోం ఐసోలేషన్‌లో ఉంటున్నారు. తాజాగా జరిపిన టెస్ట్‌లో మహేష్‌కు కరోనా నెగెటివ్ వచ్చిందట. మహేష్‌కు పాజిటివ్ వచ్చిన కొద్దిరోజులకే ఆయన సోదరుడు రమేష్ బాబు అనారోగ్యంతో మృతి చెందారు. అంత్యక్రియలకు కూడా దూరంగానే ఉన్నారు. ఆయన స్థానంలో నమ్రత అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బన్నీ న్యూ రికార్డ్

హైదరాబాద్, తొలివెలుగు: అల్లు అర్జున్‌కు సోషల్ మీడియా ఉన్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు.ఎప్పటికప్పుడు రకరకాల ఫోటోలను ఫ్యామిలీ వీడియోలను పోస్ట్ చేస్తుంటారు. అయితే.. తాజాగా సరికొత్త రికార్డును సృష్టించారు. ఇన్ స్టాగ్రామ్‌లో 15 మిలియన్ల ఫాలోవర్స్ ని సొంతం చేసుకున్నారు. ఇప్పటివరకు ఈ ఘనత ఏ సౌత్ ఇండియన్ స్టార్‌కు రాలేదు. మొట్టమొదటిగా అల్లు అర్జున్ ఈ రికార్డ్‌ని బద్దలు కొట్టాడు. ఈ విషయాన్ని బన్నీ తన సోషల్ మీడియా ద్వారా చెప్తూ మీ అందరి ప్రేమకు ధన్యవాదాలు.. వినయ పూర్వకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## స్టార్‌తో రియల్ స్టార్

ముంబై, తొలివెలుగు:వయసు మీద పడుతున్నా వ్యాపారంపై ఇప్పటికీ పట్టు సడలని పారిశ్రామికవేత్త ఎవరంటే ఎవరికైనా ఠక్కున గుర్తొచ్చే పేరు రతన్‌టాటా. సోషల్ మీడియాలో పెద్దగా యాక్టివ్‌గా ఉండని ఆయన.. తాజాగా చేసిన ఓ ట్వీట్‌వైరల్ అవుతోంది. అమెరికా గల్ఫిన్‌లో జాగ్వార్‌షోరూమ్‌ను సందర్శించిన టాటా.. అదే సమయంలో అక్కడ జరిగిన ఓసంఘటన తాలూకు ఫోటోను పంచుకున్నారు. ఫేమస్ రాక్ బ్యాండ్‌బృందమైన రోజెస్‌బ్యాంక్‌కి చెందిన స్లాష్‌అక్కడ కనిపించారు. రతన్ టాటా స్లాష్‌తో కలిసి ఫోటో దిగారు. దాన్నే పోస్ట్ చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఏపీ.. కరోనా టెన్షన్

అమరావతి, తొలివెలుగు:ఏపీలో కరోనా కేసులు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయి. గురువారం 4,528 కరోనా కేసులు వెలుగుచూశాయి. ఆరోగ్యశాఖ లెక్కల ప్రకారం ఇప్పటిదాకా నమోదైన మొత్తం కేసుల సంఖ్య 20,93,860కు చేరింది. వారిలో ఇప్పటివరకు 20,61,039 మంది వైరస్‌ను జయించారు.ఇటు మొత్తం మృతులసంఖ్య 14,508కు పెరిగింది. యాక్టివ్ కేసుల సంఖ్య 18,313గా ఉంది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## దేవుడికి.. వర్మ కోరిక

హైదరాబాద్, తొలివెలుగు:ఇటీవల కాలంలో సినిమా టికెట్ల ధరల విషయంలో ఇన్వాల్వ్ అయిన దర్శకుడు వర్మ.. ఏపీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వస్తున్నారు. తాజాగా మరో ట్వీట్ చేశారు. "టికెట్ల ధర పెంపునకు ప్రభుత్వం అంగీకరించాలని దేవుడిని వేడుకుంటున్నా. ఫ్లాప్‌సినిమాలకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని కోరుతున్నా. చిన్న సినిమాలు కూడా బాహుబలిని మించి హిట్‌కావాలని ఆశిస్తున్నా" అంటూ ఆర్జీవీ ట్వీట్‌చేశారు. త్వరగా చనిపోవాలని తనను ద్వేషించే వాళ్లు కోరుకుంటారన్న ఆయన... వారికోరిక నెరవేరాలని కోరుకుంటున్నా అంటూ వరుస ట్వీట్లు చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## డబుల్ డోస్ పక్కా

హైదరాబాద్, తొలివెలుగు:అక్కినేని నాగార్జున, నాగచైతన్య హీరోలుగా కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం బంగార్రాజు. గతంలో సూపర్ డూపర్ సాధించిన సోగ్గాడే చిన్నినాయన సినిమాకు సీక్వెల్ గా ఇది రెడీ అయింది. కృతిశెట్టి, రమ్యకృష్ణ హీరోయిన్స్‌గా నటించారు. అయితే.. ఈ సినిమా రిలీజ్ సందర్భంగా చిత్ర యూనిట్ కి విషెస్ చెప్తూ మెగా హీరో సాయిధరమ్ తేజ్ ట్వీట్ చేశారు. పండుగ సీజన్‌లో స్క్రీన్‌పై డబుల్ డోస్ ఎంటర్ టైన్‌మెంట్ పక్కా అని, కచ్చితంగా ఈ సినిమా మీలో జోష్ నింపడం గ్యారంటీ అని చెప్పారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వీఐపీలే ముద్దా? సామాన్యులు వద్దా?

తిరుపతి, తొలివెలుగు:తిరుమల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మహాద్వారం దగ్గర భక్తులు బైఠాయించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపైస్థానికులు, శ్రీవారి భక్తులు అభ్యంతరం తెలుపుతున్నారు. సీఎం జగన్ విచారణకు ఆదేశించి బాధ్యులైన అధికారులను తిరుమల

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# భయమెందుకు కేటీఆర్

**అంతా సూపర్.. చెప్పడానికి భయమెందుకు?**
**చర్చకు వచ్చి నోళ్లు మూయించవచ్చు కదా?**
**దేశానికి పథకాలు నేర్పిందే మీరు కదా?**
**గొప్ప పనులు చేసి మొహమాటం ఎందుకు?**






హైదరాబాద్, తొలివెలుగు:

రైతులకు తెలంగాణ చేస్తున్నంత మేలు దేశంలో ఏ రాష్ట్రం చేయడం లేదు చర్చకు ఎవరొస్తారో రండి.. బీజేపీనా? కాంగ్రెసా?.. ఎవరైనా సరే బస్తీ మే సవాల్. ఇదీ.. ఐటీ మంత్రి, కాబోయే సీఎంగా ప్రచారంలో ఉన్న కల్వకుంట్లతారకరామారావుఛాలెంజ్. ఈ ఛాలెంజ్‌ను స్వీకరించిన పీసీసీచీఫ్ రేవంత్ రెడ్డి చర్చకు తాను సై అన్నారు. ఇటు.. ఎప్పటికప్పుడు రైతు సమస్యలని కళ్లకు కట్టి.. పరిష్కారాల కోసం సర్కార్ ను నిలదీసే ఏకైక మీడియా తొలి వెలుగు సైతం కేటీఆర్ సవాల్‌కు స్పందించింది. తక్షణమే తొలి వెలుగు స్టూడియోను వేదికగా సిద్ధం చేసింది.కానీ.. సానుకూలంగా స్పందించిన రేవంత్ మాత్రమే స్టూడియోకు వచ్చారు. ఇక్కడే నెటిజన్ల మెసేజ్‌ల వెల్లువ మొదలైంది. అనేక మంది నెటిజన్లు కేటీఆర్ కు వేస్తున్న సూటి ప్రశ్నలివే!

– ఏడేళ్ల టీఆర్ఎస్ పాలనలో ఎంతో చేశాం అని చెప్తున్నారు కదా? దేశంలోని అన్ని రాష్ట్రాలు మా పథకాలే కాపీ కొడుతున్నారని పదే పదే అంటారు కదా? మరి.. బహిరంగ చర్చకు వచ్చి అవన్నీ

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## క్లిక్ చేశారో.. ఖాళీయే!

ఢిల్లీ,తొలివెలుగు:ఒమిక్రాన్ భయంతోఅతిగాఆందోళన పడుతున్నారా? ఆ పేరుతో ఏదైనా మెయిల్ వచ్చినా,మెసేజ్ వచ్చినా కంగారు కంగారుగా క్లిక్ చేసేస్తున్నారా..? ఓటీపీలు అడిగితే ఇచ్చేస్తున్నారా..? అయితే.. బీ కేర్ ఫుల్. మీరు పడుతున్న ఆ ఆందోళనే మీ జేబు ఖాళీ చేయొచ్చు. అకౌంట్లలో పైసాలేకుండా మీకు తెలియకుండానే ఖాళీఅయ్యే ప్రమాదం ఉంది. తస్మాత్ జాగ్రత్త.. మిమ్మల్ని నిలువునా దోచుకునే సైబర్ నేరగాళ్లు మోపయ్యారు. ఫోర్టీగార్డ్ అనే సైబర్ సెక్యూరిటీ రీసర్చ్ సంస్థ ఈ విషయాన్ని వెల్లడించింది. సైబర్ క్రిమినల్స్‌కు ఒమిక్రాన్ ఓ వెపన్‌గా మారిందన్న ఆందోళనకరమైన విషయాన్ని వెలుగులోకి తెచ్చింది. ఒకటి కాదు.. రెండు కాదు.. నాలుగైదు అంతకన్నా కాదు. ఇప్పటికే 12 దేశాలు కొత్త మాల్ వేర్ బారిన పడ్డాయట. ఈ మెయిల్స్ ద్వారా రెడ్‌లైన్ మాల్వేర్‌ను పంపిస్తున్నారు. వాటితో నెటిజన్ల యూజర్ ఐడీలు, పాస్‌వర్డ్‌లు అన్నీ తెలుసుకుంటున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆ టైమ్ వచ్చింది : డీకే అరుణ

హైదరాబాద్, తొలివెలుగు:



తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రికి కనీసం చిత్తశుద్ధి లేదని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆరోపించారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కేసీఆర్ ఎందుకు పాల్గొనలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధాని ప్రజలకోసంతన సమయాన్ని కేటాయిస్తే, ముఖ్యమంత్రి మాత్రం చాలా బిజీగా ఉన్నారని ఎద్దేవ చేశారు. కేసీఆర్ వ్యవహారశైలిని ప్రజలు గమనిస్తున్నారని.. తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు డీకే అరుణ.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కోవాగ్జిన్.. నెంబర్ వన్

హైదరాబాద్, తొలివెలుగు:ప్రపంచాన్ని వణికిస్తోన్న కరోనా మహమ్మారికిచెక్ పెట్టేందుకు ఉన్న ఏకైక మార్గం వ్యాక్సినేషన్ ఒక్కటే. ఇది గుర్తించిన అన్ని దేశాలు వ్యాక్సిన్ల ఉత్పత్తి, వ్యాక్సినేషన్‌పై దృష్టి సారించాయి.భారత్‌లో దేశీయంగా తయారై అనుమతి పొందిన వ్యాక్సిన్లలో భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన వాటిలో కొవాగ్జిన్ టీకా ఒకటి. తాజాగా ఇది అరుదైన ఘనత సాధించింది. చిన్నారులు, వయోజనులకు పంపిణీ చేస్తున్న కొవాగ్జిన్ 'యూనివర్సల్ వ్యాక్సిన్'గా గుర్తింపు పొందింది.ఈ విషయాన్ని భారత్ బయోటెక్ సంస్థ వెల్లడించింది.కోవిడ్‌కు గ్లోబల్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేయాలన్న తమ లక్ష్యం దీంతో నెరవేరిందని ప్రకటించింది. వ్యాక్సిన్ అభివృద్ధి, లైసెన్సులకు సంబంధించినఅన్ని ప్రక్రియలు పూర్తి అయినట్టు కూడా వెల్లడించింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కోళ్ల కొట్లాటలో.. కోట్ల ఆట

కాకినాడ, తొలివెలుగు:



ఉభయగోదావరి జిల్లాల్లో కోడి పందాలు జోరుగా కొనసాగుతున్నాయి. భీమవరం నుంచి అమలాపురం వరకు భారీగా పందాలు జరుగుతున్నాయి. కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి. పశ్చిమ గోదావరి ఏజెన్సీ మెట్ట ప్రాంతాల్లో గుండాట, పేకాట, కోడి పందాలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. జంగారెడ్డి గూడెంలో బైపాస్‌రోడ్‌లో పామాయిల్ తోటలో బరులు ఏర్పాటు చేశారు. జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, పోలవరం, కొయ్యలగూడెం మండలాల్లో కత్తులు దూసుకుంటున్నాయి కోళ్లు. కోడిపందాల దగ్గర మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి.పందెంబరులుచూస్తుంటే జాతరనుతలపిస్తున్నాయి.సంక్రాంతి పండుగ మూడు రోజులు ఇదే సందడి కొనసాగనుంది. బరుల దగ్గర ఎక్కడా కోవిడ్ నిబంధనలు పాటించడం లేదు. చాలామంది మాస్కులు లేకుండానే తిరుగుతున్నారు.సోషల్‌డిస్టెన్స్ అనే పదాన్నే మర్చిపోయారు.భీమవరం, ఉండి, వెంప, తణుకు, దెందులూరు, రావులపాలెం, అమలాపురంలో భారీగా బరులు ఏర్పాటు చేసి కోడి పందాలు నిర్వహిస్తున్నారు. అలాగేరామచంద్రాపురం,ముమ్మిడివరం, కాకినాడ, రాజోలు, ఐ.పోలవరం, రాజానగరంలోనూ పందాలు కొనసాగుతున్నాయి.అనపర్తిలో స్థానిక ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి స్వయంగా కోడి పందాలను రిబ్బన్ కట్ చేసి మొదలు పెట్టారు. కాకినాడ రూరల్‌లో స్థానిక మంత్రి మద్దతుతో యథేచ్ఛగా పందాలు జరుగుతున్నాయి. కాట్రానికోనలో రాష్ట్ర స్థాయి పందాలు భారీ ఏర్పాట్ల మధ్య మొదలయ్యాయి.కోట్లరూపాయలు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఐస్‌లో నైస్ గేమ్

ఢిల్లీ, తొలివెలుగు:ఎముకలు కొరికే చలిని తట్టుకోవడం.. విపత్కర పరిస్థితుల్లో చిక్కుకుపోయిన పౌరులను రక్షించడం.. ఏదైనా సరే దేశం పట్ల భారత ఆర్మీ చూపే అంకితభావం ప్రశంసనీయం. ఆమధ్య తుపానులో మోకాళ్ల లోతు మంచులో దృఢంగా నిలబడిన ఆర్మీ జవాన్ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. తాజాగా మరో వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఆర్మీ జవాన్లు గడ్డకట్టే చలి వాతావరణంలోనూ వాలీబాల్ ఆడుతూ కనిపించారు. విపరీతంగా మంచు కురుస్తున్నా కూడా సరదాగా కాసేపు గడిపారు. ఐఏఎస్ అధికారి అవనీష్ శరణ్ ఈ వీడియోను షేర్ చేశారు. రెండు జట్లుగా విడిపోయిన జవాన్లు మంచులో వాలీబాల్ ఆడారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# 74 ఏళ్ల తర్వాత! ఇది సినిమా కాదు

చండీగఢ్, తొలివెలుగు:





**ఎన్నాళ్లో వేచిన ఉదయం**
**దేశ విభజన సమయంలో దూరం**
**ఇన్నాళ్లకు కలుసుకున్న బ్రదర్స్**

మీరంతా సల్మాన్ నటించిన భారత్ సినిమా చూశారా? దేశ విభజన సమయంలో విడిపోయిన కుటుంబాలు చాలా ఏళ్ల తర్వాత కలుసుకునే సీన్స్ ఎంతో చక్కగా తెరకెక్కించారు. అవి రీల్ సీన్సే అయినా రియల్ గానూ జరుగుతుంటాయి.తాజాగా ఇద్దరు అన్నదమ్ములు 74 ఏళ్ల తర్వాత ఒక దగ్గరికి చేరారు. 80ఏళ్ల ముహమ్మద్ సిద్ధిక్, 78 ఏళ్ల హబీబ్ అన్నదమ్ములు. వీరు 74 ఏళ్ల క్రితం దేశ విభజన సమయంలో విడిపోయారు. ఇన్నాళ్లకు ఒకరినొకరు కలుకుసుకున్నారు. పాకిస్థాన్‌లోని కర్తార్‌పుర్ సాహిబ్ ఇందుకు వేదికైంది. ఇన్నేళ్ల తర్వాత కలుసుకున్న ఆనందంలో సోదరులిద్దరూ భావోద్వేగానికి లోనయ్యారు.ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని కంటతడి పెట్టుకున్నారు. 1947లో హబీబ్.. సోదరి, తల్లితో కలిసి తాతయ్య ఇంటికి వెళ్లాడు. సరిగ్గా అదే సమయంలో దేశ విభజన జరిగింది. సరిహద్దుల్లో అల్లకల్లోలం. అప్పుడే వీరి కుటుంబం విడిపోయింది. ఫైసలాబాద్ జిల్లా శివార్లలోని ఫుగారన్ గ్రామంలో ఉంటున్న సిద్ధిక్ రెండేళ్ల క్రితం కెనడాకు చెందినసిక్కుసామాజిక కార్యకర్తను సంప్రదించాడు. వీరి స్టోరీ ఇంట్రస్టింగ్‌గా అనిపించి కలపాలని నిర్ణయించుకుని హబీబ్, సిద్ధిక్‌ను ఒకచోటకుతీసుకొచ్చారు.ప్రస్తుతం వీరిద్దరి వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ అన్నదమ్ముల భేటీకి ఇంత సమయం ఎందుకు పట్టిందని నెటిజన్లు ప్రశ్నించగా... ఇద్దరు ఒకరినొకరు చనిపోయారని భావించడం వల్లే ఇంత లేట్ అయిందని చెప్పారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/